

2

ముగిసిన కేటీఆర్

# ఈడీ విచారణ


కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 17 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 288 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




2

సొంతూళ్ల నుండి...

నగర బాట పట్టిన ప్రజలు

# ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు



ఇస్రో మూడవ లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం

సుమారు 3,985 కోట్లతో నిర్మాణం

కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ జనవరి 16(నిఘా న్యూస్):** పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడిరచారు. ఢల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడిరచారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడిరచారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌళిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే, మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉ ఒడనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియ నున్నాయి. ఎనిమిదో వేతన

..మిగతా 2లో



ఎన్‌కౌంటర్‌లో 12 మంది

మావోయిస్టుల

# మృతి?

2


బీజాపూర్ అడవుల్లో

జల్లెడ పడుతున్న పోలీసులు

అమెరికాలో వచ్చే ఆదాయాన్ని...

# ఆంధ్రాలో సంపాదించవచ్చు

అక్కడ స్థానికుల కంటే మనవాళ్లే ఎక్కువ సంపాదిస్తున్నారు



పీ-3 గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. అందుకే పీ-4 విధానం (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్- పార్టనర్‌షిప్) ను తీసుకొచ్చాం

అమెరికా లాంటి వాతావరణం ఏపీలో కల్పించేందుకు కృషి

దీనితో రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది

భవిష్యత్తులో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు పారిపోయేలా చేశారు

పోలవరం ప్రాజెక్టును గోదాట్లో కలిపేశారు

మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

**అమరావతి జనవరి 16(నిఘా న్యూస్):** 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ.2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం. అప్పటికి రూ.58.14లక్షలు అవుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని, గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు. 'టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్

..మిగతా 2లో



ఈనెల 23 వరకు విదేశీ పర్యటనలో

# సీఎం రేవంత్

గురువారం రాత్రి ఢిల్లీ నుండి సింగపూర్ బయలుదేరిన ముఖ్యమంత్రి బృందం

**హైదరాబాద్ జనవరి 16 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. ఆరు రోజులపాటు విదేశాల్లోనే ఉండనున్నారు. గురు వారం రాత్రి ఢిల్లీ నుంచి బయల్దేరిన సీఎం రేవంత్ బృందం. ముందుగా సింగపూర్‌కు చేరుకుంటుంది. మూడు రోజులపాటు అక్కడే ఉండనున్నారు. అనంతరం దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు జరుగనున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొంటారు. ఈ పర్యటనలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వెంట ఉంటారు. గురువారం రాత్రి 10 గంటలకు ఢిల్లీ నుంచి బయల్దేరారు. ముఖ్యమంత్రి ముందుగా సింగపూర్‌కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో అక్కడ పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో

..మిగతా 2లో



ఎమ్మెల్యేల అనర్హతపై...

సుప్రీంను ఆశ్రయించిన

# బీఆర్ఎస్

హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలైనా

స్పీకర్ చర్యలకు

ఉపక్రమించ లేదని పిటిషన్

2

లై డిటెక్టర్ పరీక్షకు

# నేను సిద్ధం

2

ఏసీబీ అడిగిన ప్రశ్నలనే ఇడి అడిగింది

మరోమారు విచారణకు పిలిస్తే వస్తా : కేటీఆర్



నటుడు సైఫ్ అలీ ఖాన్‌కు

# కత్తి పోట్లు

హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు


ప్రాణాపాయం లేదని ప్రకటించిన వైద్యులు

**ముంబై జనవరి 16(నిఘా న్యూస్):** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది. ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది. సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు

..మిగతా 2లో

అంతరిక్షంలో ఒక్కటైన

# రెండు ఉపగ్రహాలు



విజయవంతంగా స్పేస్ క్రాఫ్ట్ అనుసంధానం

ఇస్రో డాకింగ్ స్టంట్‌లో

సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా

2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని

ఇండియా ప్లాన్


**హైదరాబాద్ జనవరి 16 (నిఘా న్యూస్):** ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడిరచింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిల్కెట్లను తీసుకు వచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిల్కెట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్

..మిగతా 2లో



# కేంద్ర మంత్రితో సీఎం భేటీ

**న్యూఢిల్లీ జనవరి 16 (నిఘా న్యూస్):** కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజినల్ రింగ్ రోడ్డు, పర్యాటక శాఖకు సంబంధించిన కొన్ని అటవీ భూములకు సంబంధించి పర్యావరణ అనుమతులు కేంద్రం ఇవ్వాల్సి ఉన్నది. వీటికి సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలకు వెంటనే అనుమతులు ఇవ్వాలని భూపేంద్ర యాదవ్ ను కోరినట్లు తెలిసింది. ఈ భేటీలో మంత్రులు పొన్నం, పొంగులేటి, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.



# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

మూసివేతకు ఎలాంటి బెదిరింపులు లేవు

అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ప్రకంపనలను సృష్టించిన విషయం తెలిసిందే

సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్

2

# తెలంగాణ సాకారంలో జైపాల్ రెడ్డిది కీలక పాత్ర

జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా సీఎం రేవంత్ నివాళి



2

# అమెరికాలో వచ్చే ఆదాయాన్ని. ఆంధ్రాలో సంపాదించవచ్చు

మొదటి పేజీ తరువాయి...



క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం‘ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ‘ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి. గత ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు.సంపద సృష్టిస్తాం, ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. అందుకే తెలంగాణకు హైదరాబాద్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్‌వే ద్వారా ఎన్‌పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో పరిహారం అందించేందుకు బాధితుల ఇళ్లు, బ్యాంకు ఖాతాల విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇంటికి జియో ట్యాగ్, ఎన్‌పీ ఖాతాతో ఇబ్బందులు అధిగమించవచ్చన్నారు. హెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం అని అన్నారు. ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం. గతంలో నేను చెప్పింది. ఇప్పుడు జరిగేది ప్రజలకు వివరించాం. ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకెళ్తున్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ ఇచ్చారు. వికసిత్ భారత్‌కు కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. పది సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం లక్ష్యం. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి నిరంతరం శ్రమించాలి. పేదలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి కార్యక్రమం చేపట్టాలి. ధనికులు తమ శక్తి సామర్థ్యాల మేరకు కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటికే సంపద సృష్టిలో పీ-3(పబ్లిక్-ప్రైవేట్- పార్ట్‌నర్‌షిప్) గేమ్‌ఛేంజర్‌గా నిలిచింది. అందుకే పీ-4 విధానం తీసుకొచ్చాం. ప్రజలను ఆర్థికంగా పైకి తేవడానికి పీ-4 విధానం (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్- పార్ట్‌నర్‌షిప్) గేమ్ ఛేంజర్ కానుందని వివరించారు ‘గతేడాదితో పోలిస్తే ఈసారి 4.03 శాతం వృద్ధి సాధించాం. ఈసారి వృద్ధిరేటు 12.94శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం. రాష్ట్ర వనరులు, ఎఫ్ఆర్‌బీఎం ద్వారా రూ.3.23లక్షల కోట్లు ఖర్చు పెట్టొచ్చు. 15శాతం వృద్ధితో వచ్చే ఏడాదికి జీఎస్‌డీపీ 18.47లక్షల కోట్లుగా ఉంటుంది. రూ.64,600 కోట్ల ఎఫ్ఆర్‌బీఎంకు అవకాశం వస్తుంది. దీని వల్ల రాష్ట్రానికి రూ.1,20,056 కోట్ల ఆదాయం వస్తుంది. ఇదే విధంగా వృద్ధి సాధిస్తే ఏడాదికి అదనంగా రూ.20,645 కోట్లు వస్తుందని సీఎం వివరించారు. పండుగల సంస్కృతిని కాపాడటమే అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ జీఎస్డీపీ ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమెట్ 2024-25పై సీఎం మీడియాతో మాట్లాడుతూ తమిళనాడు సరిహద్దుల్లో ఉండటంతో రాయలసీమలో జల్లికట్టు ఉండేదని, గ్రామాలకు ఈ సారి 10 లక్షల మంది వచ్చారని తెలిపారు. తమ మూలాలను గుర్తు పెట్టుకోవడం మంచి అలవాటన్నారు. తెలుగువారు గ్లోబల్‌గా ఎదుగుతున్నారన్నారు. గతంలో సంక్రాంతికి ఇప్పటి సంక్రాంతికి రాష్ట్రంలో రోడ్లలో తేడా స్పష్టంగా కనిపించిందన్నారు. అందరినీ ఫ్రీ వదిలివేశాం. వాళ్ళు కూడా ఆనందంగా ఉన్నారని సీఎం అన్నారు. ఏపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు.



## నటుడు సైఫ్ అలీ ఖాన్‌కు కత్తి పోట్లు

మొదటి పేజీ తరువాయి...

విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు. సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది. సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించింది. నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది. బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని, దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది. క్లూల కోసం ఓ బృందం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తోంది. ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి.నిందితుడి కోసం ముంబై నుంచి ఓ బృందం వెతుకుతుంది. గురువారం ఉదయం బాంద్రా (పశ్చిమ) లోని సైఫ్ ఇంటి బయట స్నిఫర్ డాగ్స్ కనిపించాయి. ముంబై పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్ బృందం ఓ ప్రకటనలో ’మిస్టర్ సైఫ్ అలీఖాన్ నివాసంలో ఓ దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియా, అభిమానులు సమయమనం పాటించాలి’ అని కరీనా కపూర్ తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులు క్షేమంగా ఉన్నారని కరీనా కపూర్ బృందం ధృవీకరించింది. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారని, ఆయన అభిమానుల ప్రార్థనలు ఫలించాయని, ఆపరేషన్ చేసిన వైద్య బృందానికి ధన్యవాదాలని తెలిపారు.

## సొంతూళ్ల నుండి... నగర బాట పట్టిన ప్రజలు

విజయవాడ జనవరి 16 (నిఘా న్యూస్): సంక్రాంతి సంబరాలు ముగియడంతో ఎక్కడెక్కడి నుంచో సొంతూళ్లకు వచ్చిన వారంతా తిరుగు ప్రయాణమవుతున్నారు. వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఆర్టీసీ సన్నాహాలు చేసింది. ఈ నెల 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాలకు 3 వేల 300 అదనపు బస్సులు ఏర్పాటు చేసింది. ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి చోట్లకు వెళ్లేవారు విజయవాడ చేరుకొని అక్కడి నుంచి బస్సుల్లో ప్రయాణిస్తారు. ఈ పరిస్థితుల వల్ల విజయవాడ నుంచి ఆయా ప్రాంతాలకు వెళ్లేవారి కోసం ఎన్టీఆర్ జిల్లా ఆర్టీసీ అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి దానం తెలిపారు. సంక్రాంతి పండుగ సెలవులకు సొంతూళ్లకు వచ్చిన ప్రజలు తిరిగి నగరబాట పట్టారు. సొంతూర్లలో పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న వారంతా తిరిగి హైదరాబాద్ బాట పట్టారు. హైదరాబాదులో ఉంటున్న ఏపీకి చెందిన వారంతా సంక్రాంతి పండుగకు తరలివచ్చారు. పండుగ అనంతరం తిరిగి హైదరాబాదుకు బయలుదేరి వెళ్తున్నారు. దీంతో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరుతున్నాయి. కార్లు బైకులు ఇతర వాహనాలపై తరలి వెళ్తున్నారు. కంచికచర్ల మండలం కీసర టోల్‌గేట్ వద్ద వాహనాలు ఒక్కొక్కటిగా హైదరాబాద్ వైపు వెళ్తున్నాయి. నందిగామలోని వై జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ వంతెనకు అనుసంధానంగా రహదారులు నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణ పనుల వలన సర్వీస్ రోడ్ నుంచి హైదరాబాద్ వైపు వాహనాలు పంపిస్తున్నారు. సర్వీస్ రోడ్డు మొత్తం గుంతల పడి అధ్వానంగా ఉండటంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉంది. దీనివల్ల కార్లు ముందుకు వెళ్లడం కష్టంగా ఉంది. ఒకదాని తర్వాత ఒకటి వరుసగా తరలి వెళ్తున్నాయి. సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వచ్చిన వారందరూ తిరుగు ప్రయాణమయ్యారు. తిరుగు ప్రయాణికుల కోసం కడప జిల్లా ఆర్టీసీ అధికారులు 270 ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. ఈ మేరకు తిరుగు ప్రయాణికులతో కడప ఆర్టీసీ బస్టాండ్ కిటకిటలాడిపోయింది. కానీ సకాలంలో బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రయాణికులు పడిగాపులు కావాల్సి వచ్చింది. కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం, తిరుపతి తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులను ప్రయాణికులతో నిండిపోయాయి. సాయంత్రం నాలుగు గంటల నుంచి విజయవాడ, హైదరాబాద్ బస్సుల సర్వీసులు కూడా ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక బస్సు సర్వీసులో ఆర్టీసీ అధికారులు సాధారణ టికెట్లు వసూలు చేస్తుండడంతో రద్దీ ఎక్కువగా ఉంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మరిన్ని అదనపు బస్సులను ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీసులు ఈనెల 19 వరకు ఏర్పాటు చేశామని అధికారులు పేర్కొన్నారు.

## ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టుల మృతి?

**బీజాపూర్ అడవుల్లో జల్లెడ పడుతున్న పోలీసులు**


చింతూరు జనవరి16 (నిఘా న్యూస్): మావోయిస్టు ప్రభావిత బీజాపూర్ జిల్లా అడవుల్లో మావోయిస్టులు దాగి ఉన్నారని సమాచారం అందడంతో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులను శోధించి నిర్మూలించేందుకు డిఆర్జి బీజాపూర్, సుకుమా, దంతివాడ, కోబ్రా 204,205,206,208,210 సిఆర్పిఎఫ్ 229 బెటాలియన్ల సంయుక్త బృందం గురువారం ఉదయం నుంచి అడవుల్లో నిరంతరం వెతుకుతోంది. సెర్చ్ ఆపరేషన్స్ సందర్భంగా మావోయిస్టులకు పోలీసులకు ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. రెండు వైపుల నుండి అడపా దడపా కాల్పులు జరుగుతున్నాయి. అయితే ఇప్పటివరకు 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. రాత్రిపూట భద్రతా బలగాలు భారీ సంఖ్యలో హతమార్చే అవకాశం ఉంది. సెర్చ్ ఆపరేషన్ పూర్తయిన తర్వాతే ఎన్కౌంటర్ కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని డిఐజీ పి.సుందర్ రాజ్ వెల్లడించారు.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

న్యూఢిల్లీ జనవరి 16 (నిఘా న్యూస్): గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. ‘హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను’ అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

# ఎమ్మెల్యేల అనర్హతపై... సుప్రీంను ఆశ్రయించిన బిఆర్ఎస్

న్యూఢిల్లీ జనవరి16 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.కారు గుర్తుపై గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి తొమ్మిది నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు,




దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత హరీష్ రావు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. ఈ పిటిషన్ దాఖలు చేయడమే గాకుండా కేటీఆర్ విసయంలో లీగల్‌గా చర్చించేందుకే అని తెలుస్తోంది.

# ఈనెల 23 వరకు విదేశీ పర్యటనలో సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి...

సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ని సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్‌లో రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు. సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం 20వ తేదీ ఉదయం దావోస్ కు చేరుకుంటుంది. 20 నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడుల లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో వెల్లడిరచారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర



ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ) పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటిలో ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. గత ఏడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయల్దేరుతుంది.

# లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం

హైదరాబాద్ జనవరి 16 (నిఘా న్యూస్): ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు. ‘రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చువుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా అని కేటీఆర్ తెలిపారు.

## ముగిసిన కేటీఆర్ ఈడీ విచారణ

హైదరాబాద్ జనవరి16(నిఘా న్యూస్): ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ ముగిసింది. దాదాపు 7 గంటల పాటు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై ప్రధానంగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారించారు. ఫార్ములా-ఈరేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా, ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి పెద్దసంఖ్యలో భారాస కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బాష్పవాయువు, వాటర్‌కెనాన్ల వాహనాలను పోలీసులు తెప్పించారు. ఉదయం 10.40 గంటల నుంచి ఈడీ అధికారులు కేటీఆర్‌ను విచారించారు. ఈ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో పలువురు భారాస నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈడీ ఆఫీసు వైపు వచ్చే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. కార్యాలయం నుంచి వెళ్లిపోవాలని భారాస కార్యకర్తలకు సూచించారు.

## అంతరిక్షంలో ఒక్కటైన రెండు ఉపగ్రహాలు

మొదటి పేజీ తరువాయి...

ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

## తెలంగాణ సాకారంలో జైపాల్ రెడ్డిది కీలక పాత్ర

**జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా సీఎం రేవంత్ నివాళి**

న్యూఢిల్లీ జనవరి16 (నిఘా న్యూస్): ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...

సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.



సంక్రాంతి పండుగ సందర్భంగా మెడకు చైనా మాంజా చుట్టుకొని తీవ్రంగా గాయపడిన తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన ట్రాఫిక్ కానిస్టేబుల్ శివరాజ్ ను నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత పరామర్శించారు. పండగ రోజు విధులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు శివరాజ్ నారాయణగూడ ఫ్లైఓవర్ మీదుగా ద్విచక్ర వాహనంపై వస్తుండగా చైనా మాంజా ఆయనకు మెడకు చుట్టుకుని గాయపడ్డాడు. దీంతో ఆయనను పోలీసులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న కార్పొరేటర్ అమృత శివరాజ్ ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించారు.

*-అంబర్ పేట, జనవరి 16 (నిఘా న్యూస్):*

## పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్: బుడుమాల



**పహాడీషరీఫ్, జనవరి 16 (నిఘా న్యూస్):** పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టి అని 16వ వార్డు కౌన్సిలర్ బుడుమాల యాదగిరి అన్నారు. జల్పల్లి ప్రధాన గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన నూతన రేషన్ కార్డుల ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్న కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గతంలో రేషన్ కార్డు లేనివారు ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్నారు అన్నారు. ఇంటింటికి వెళ్లి దరఖాస్తు చేసుకున్న వారు అర్హులా కాదా అనే విషయాన్ని ప్రభుత్వ సర్వే చేస్తుందన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పనిచేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే ప్రభుత్వము రేషన్ కార్డు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకింది నవీన్ గౌడ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీరు శ్రీనివాస్, సూపర్వైజర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూస వెంకయ్య సంతాప సభ

### హాజరైన కసిరెడ్డి నారాయణరెడ్డి



**బీబీనగర్, జనవరి 16 (నిఘా న్యూస్):** బీబీనగర్ లో పూస వెంకయ్య సంతాప సభకు హాజరైన నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి. యాదాద్రి, భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని వెనికిరాల గ్రామంలో మత్స పారిశ్రామిక సంఘం అధ్యక్షులు పూస జాంగిర్ తండ్రి సంతాప సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని పూస వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస వెంకయ్య వ్యక్తిగతంగా చాలా మంచి వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్, మత్స పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పూస జంగిర్, వినికిరాల గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ వెనికిరాల 89-90 బ్యాచి అధ్యక్షుడు డాక్టర్ నాశబోయిన బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరే నరసింహ, నాయకులు మార్త రమేష్, బూరుగుపల్లి గణేష్, కొమిరి రమేష్, మార్తా ఉపేందర్, ఆకుల మురళీకృష్ణ, వట్టి పెల్లి కుమార్, హరిగే లక్ష్మయ్య, తత్తరి శివరాజా, కట్ట రమేష్, యాకరి లింగం, ఎండి ఖాదర్, గద్దె యాదగిరి, పూస రవి, కట్ట బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## యాదమ్మకు అండగా పోలీస్ సిబ్బంది



**మల్కాజిగిరి, జనవరి 16 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 6న తత్తరి ఆంజనేయులు అనే వ్యక్తి తన పానీపూరి బండికి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడం వల్ల మరణించాడు. ఆయన భార్య యాదమ్మ పోలీస్ స్టేషన్ లో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తుంది. ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు స్టేషన్ పోలీస్ సిబ్బంది అండగా నిలిచారు. సుమారు లక్ష రూపాయలు జమ చేశారు. గురువారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారయణ చేతుల మీదుగా ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# వ్యవసాయేతర భూముల సర్వేపై కలెక్టర్ దిశా నిర్దేశం



**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 16 (నిఘా న్యూస్):** క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి వ్యవసాయానికి యోగ్యమైన భూమియేనా కాదా అనేది ఖచ్చితంగా గుర్తించి, వివరాలను జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయించాలని కీసర తహాసీల్దారును మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ఆదేశించారు. గురువారం కీసర ఎంఆర్ఓ కార్యాలయంలో గ్రామాలలో సర్వే నంబర్ల వారిగా వ్యవసాయ, వ్యవసాయేతర భూమలను గుర్తించే క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిపిఆర్ మ్యాప్ ద్వారా పరిశీలిస్తూ క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి వ్యవసాయ యోగ్యమైనదా వ్యవసాయ యోగ్యం కానిదా అని కచ్చితంగా గుర్తించాలని తెలిపారు. గ్రామాల వారీగా నిర్వహించే తనిఖీల నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను తయారు చేసి డాటా ఎంట్రీకి ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన జరగవలసిందేనని కలెక్టరు స్పష్టం చేసారు. అవసరమైన చోట సర్వేయర్ల ద్వారా సమాచారం సేకరించి లే అవుట్లు, నాలాగా మార్చిన భూములను, ఇండస్ట్రీలకు సంబంధంచిన వివరాలను జాగ్రత్తగా సేకంచాలని కలెక్టరు సిబ్బందికి సూచించారు. అనంతరం కలెక్టరు మ్యాప్ ద్వారా చీర్యాల, గోధుమకుంట గ్రామాల సర్వే నంబర్ల ద్వారా కలెక్టరు పరిశీలించి అవసరమైన సలహాలను, సూచనలు ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, కీసర తహాసీల్దారు అశోక్ కుమార్, ఆర్ ఐలు, తహాసీల్దారు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టిన రేవంత్

### అప్పుల పాలైన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్



**మహేశ్వరం, జనవరి 16 (నిఘా న్యూస్):** ఆర్థిక ఆటుపోట్లను అధిగమిస్తూ అభివృద్ధి పథంలో తెలంగాణ సర్కార్ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్ యూసఫ్ ఖాద్రి అన్నారు. ఫోర్త్ సిటీ, ఆర్ఆర్ఆర్, మెట్రో, గురుకులాల్లో సమీకృత భవనాలు ఏర్పాటుకు ఎదుర్కొంటూ అభివృద్ధిబాటలో రేవంత్ సర్కార్ ఉందన్నారు. అప్పులో కూరుకుపోయిన రాష్ట్రానికి సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి దశల వారీగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. తీవ్ర నిరాశ నిస్పృహ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ధైర్యాన్ని కల్పించి వారి సమస్యలను పరిష్కరిస్తున్నా రని, ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. గతంలో చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి రింగురోడ్డు నిర్మించినట్లుగానే అభి వృద్ధి చేసినట్లు రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, ఫోర్తు సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు తదితర మూడు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టారన్నారు. మూసీ ప్రక్షాళన పునర్జీవమే లక్ష్యంగా చేపట్టిన మూసీ ప్రాజెక్టు మొత్తం హైదరా బాద్ నగరానికి కొత్త కళ వస్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. సమీకృత గురుకులాలు ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల వారికి వేరు వేరుగా గురుకు లాలు, పాఠశాలలు ఉండేవన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున నిర్మించడం అభినందనీయమన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమంపై పాలకుల తమాషాలు

### టిడబ్ల్యూజేఎఫ్ మల్కాజిగిరి అధ్యక్షులు మల్లేష్ గౌడ్



**మల్కాజిగిరి, జనవరి 16 (నిఘా న్యూస్):** రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు ఆయా వర్గాల ప్రజలకు ఇచ్చిన సంక్షేమ హామీలు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత మాట మార్చడం పాలకులకు వెన్నతో పెట్టిన విద్య. జర్నలిస్టు సంక్షేమ హామీల పట్ల కూడ అదే జరుగుతుంది. తెలంగాణ రాష్టంలో వేలాది మంది జర్నలిస్టు కుటుంబాల సమస్యలపై పాలకుల మొసలి కన్నీళ్లు తప్ప పరిష్కారం చూపడం లేదు. ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా అనేక సమస్యలకు పరిష్కారం, అభివృద్ధిలో భాగస్వాములు.. ప్రభుత్వ గుర్తింపు ఉండి కనీస సౌకర్యాలు పొందలేని దుస్థితి జర్నలిస్టులది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఆశలు ఏ ఒక్కటి నెరవేరలేదు. ఉమ్మడి రాష్ట్రంలో పొందిన లబ్ధి, కనీస ఆనందం, రక్షణ నాది అనుకొని పోరాడిన తెలంగాణాలో మీడియాను నమ్ముకున్న వారిలో కనిపించడం లేదు అనేది నిజం. పదేళ్ల టిఆర్ఎస్ పాలకులు వ్యవహరించిన తీరుగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ప్రభుత్వ గుర్తింపు ఉన్న జర్నలిస్టుల మౌలిక సౌకర్యాల కల్పన విషయంలో నాటకాలు తప్ప నిర్దిష్ట ఆచరణ సూన్యం. పాలకుల నిర్లక్ష్యానికి పరోక్షంగా జర్నలిస్ట్ సంఘాలు కూడ కారణమైతున్నాయి. డిమాండ్ల సాధన పట్ల చిత్త శుద్ధి లేక పోవడంతో విభజించి పాలించే నైజాన్ని కలిగి ఉన్న పాలకులు ఐక్యత లోపాలను అవకాశంగా మార్చుకుంటున్నారు. జర్నలిస్టు సంఘాల మధ్య ఆదిపత్య వ్యక్తుల గుర్తింపు ప్రయోజన ఆరాటాలు జర్నలిస్ట్ సమాజ సంక్షేమానికి అవరోదంగా ఉంది. ఇది గమనించే పాలకులు హామీల అమలు పట్ల నిర్లక్ష్యం కొనసాగుతోంది. హక్కులు హామీల అమలు కోసం ఐక్యంగా మాట్లాడాలి. సాధించేంతవరకు అవసరమైన పోరాటాలకు అందరు సిద్ధం కావలి.

# జాతీయస్థాయి బాక్సింగ్ లో క్రిష్ణ కిషోర్ కు కాంస్యం



### ఎంసీపీఐ (యు) ప్రజా సంఘాల అధ్వర్యంలో ఘన సన్మానం

**శేరిలింగంపల్లి, జనవరి 16(నిఘా న్యూస్):** జనవరి 10,11,12 తేదీలలో పుదుచ్చేరి, పాండిచ్చేరి లో జరిగిన జాతీయ సౌత్ జోన్ బాక్సింగ్ చాంపియన్ షిప్ అండర్ -14 విభాగం తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని కాంస్య పతకం సాధించిన మియాపూర్ చెందిన క్రిష్ణ కిషోర్ ను యంసిపిఐ (యు)పార్టీ, ప్రజా సంఘాల అధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన క్రిష్ణ కిషోర్ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలో పాల్గొని కాంస్య పతకం సాధించడం రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. అట్టడుగు వర్గాలలో అలాంటి వారు ఎందరో ఉన్నారని అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం ఆర్థిక పరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాంటివారికి మెరుగైన శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి,తుడుం అనిల్ కుమార్,కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అంగడి పుష్ప, ఎ ఐ సి టీ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్ర దానయ్య, ఆకుల రమేష్ శివాని, యం డి సుల్తానా బేగం, శ్రీకాంత్, అరుణ్,రాజేంద్ర,వంశితదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన



**మహేశ్వరం, జనవరి 26 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఫోర్త్ సిటీలో ఏర్పాటు కానున్న స్కిల్ యూనివర్శిటీ సహా పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఇవాల్టి నుంచి ఈనెల 23 వరకు సీఎం రేవంత్ రెడ్డి బృందం సింగపూర్, దావోస్ (స్విట్జర్లాండ్) పర్యటన కొనసాగుతుందని చెప్పారు. దేశ ప్రయోజనాలు, సమైక్యత, సమానత్వం పెంపొందేలా ఏఐసీసీ కార్యాలయం ఢిల్లీలో నిర్మించామని కిచ్చెన్న హర్షం వ్యక్తం చేశారు. మాజీమంత్రి కేటీఆర్ విషయంలో ఈ- ఫార్ములా కేసు చట్ట పరిధిలో విచారణ జరుగుతుందన్నారు. ఇందులో కాంగ్రెస్ జోక్యం చేసుకోబోదని కే ఎల్ ఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికే హైకోర్టు, సుప్రీం కోర్టులు మెట్టి కాయలు వేసిన విషయాన్ని ఆపార్టీ నేతలు, కార్యకర్తలు గుర్తించాలని సూచించారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల ఏలుబడిలో అభివృద్ధి కంటే అవినీతే ఎక్కువ జరిగిందని కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గంలో రోడ్లు, అభివృద్ధి, ఫోర్త్ సిటీ నిర్మాణానికి కావాల్సిన నిధులను పార్టీలు, విపక్ష నాయకులపై వివక్షత చూపకుండా సీఎం రేవంత్ రెడ్డి కేటాయిస్తున్నారని కేఎల్ఆర్ స్పష్టం చేశారు.



నర్సప్పగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ధన కోట మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి సంబంధించి జంగిలి కిష్టయ్య కుమారుడు జంగిలి సురేందర్ దంపతులు తమ వంతు సహాయంగా ఐదువేల నూట పదహారు రూపాయలు అందజేసారు.

*-నందిగామ, జనవరి 16 (నిఘా న్యూస్):*

## ముమ్మరంగా వాహన తనిఖీలు



**నారాయణపేట, జనవరి 16 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రధాన రహదారిపై ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి హెల్మెట్ లేని 23 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల చాలా వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాలు నివారణ ధ్యేయంగా హెల్మెట్ వినియోగించని ద్విచక్ర వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే కార్ నడిపే వారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు.

## ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**వైరా, జనవరి 16 (నిఘా న్యూస్):** మహిళలు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందుండాలని ఐద్వా జిల్లా నాయకులు గుడిమెట్ల రజిత, బొంతు సమత, కంసాని మల్లికాంబ, చింతనిప్పు సులోచన అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆద్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని, రాజకీయ చైతన్యాన్ని పెంచుకొని మహిళల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నామ విజయ, నామ అనురాధ, నామ గీత, పాటి అనూష, సంక్రాంతి జ్యోతి, సంక్రాతి సత్యశ్రీ, శైలజ, జ్యోతి, సరస్వతి, లక్ష్మి, సరోజినీ, లలితా భాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం



**శ్రీకాళహస్తి, జనవరి 16 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి వెంకటరమణ యాదవ్,లక్ష్మణ్, ఉదయ్, హరి, ప్రదీప్ కుమార్, వెంకటేష్, హేమంత్ కుమార్, మహేష్, శీను, రామచంద్రయ్య, మనీ, వెంకటయ్య, ఎర్రయ్య, యాసీన్ భాష, పూడిమణి, సురేష్, బాలాజీ, రాజా, నాగరాజు, ముని చంద్ర, సాయి, వీర మహిళలు, కవిత, శారద, గాయత్రి, బత్తేమ్మ, తదితరులు పాల్గొన్నారు.



జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం తన ఛాంబర్ లో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో అంబర్ పేట నియోజక వర్గానికి సంబంధించిన ఎలక్ట్రోల్ రూల్స్ పై డిసి చర్చించారు. ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ బి రవీందర్, డిప్యూటీ తహసిల్దార్ సునీత, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, జనవరి 16 (నిఘా న్యూస్):*



దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని దమ్మాయిగూడ నుండి నాగారం ప్రధాన రహదారి ప్రక్కన కొత్తగా గణేష్ మిఠాయి దుకాణం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామారంస్ శ్రీహరి గౌడ్, 18 వ వార్డు దమ్మాయిగూడ కౌన్సిలర్, గాలి సంపత్ మేడ్చల్ జిల్లా బీజేపీ మీడియా కన్వీనర్, రామ్ బాలాపజీ, మామాజీ, బాల్ దేవ్ రాంజీ, త్రీలోక్ చందు, జై నారాయణ్, పాపా లాల్ పవర్, రామ్ నివాస్, హుక్మి చందు పవర్, త్రిలోక్జీ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

*–దమ్మాయిగూడ, జనవరి 16 (నిఘా న్యూస్):*

## మియాపూర్ 2 డిపో కండక్టర్ నిజాయితీ

### బ్యాగులో దొరికిన విలువైన వస్తువులు 5 తులాల బంగారం, 10 వేల నగదు డీపోలో అందజేత డీఎం సమక్షంలో సదరు మహిళకు అప్పగింత



**శేరిలింగంపల్లి, జనవరి 16 (నిఘా న్యూస్):** మియాపూర్ 2 డిపోలో పనిచేయుచున్న ఎన్ కుమార్ అనే కండక్టర్ తన నిజాయితీని చాటుకున్నాడు. జనవరి 2వ తేదీన ఉష అనే మహిళ బస్సులో ప్రయాణం చేస్తూ తన బ్యాగును బస్సులోనే వదిలేసి బస్సు దిగిపోయింది. అయితే బస్సులో కండక్టరుగా ఉన్న కుమార్ మహిళ పర్సును తీసుకొని డిపోలో అప్పగించాడు. ఆబ్యాగులో విలువైన వస్తువులు 5 తులాల బంగారం, 10 వేల నగదు ఉన్నాయి. గురువారం బ్యాగులో దొరికిన సమాచారం మేరకు డిపో మేనేజర్ ఉష ఫోన్ నెంబర్ తెలుసుకొని ఫోన్ ద్వారా పిలిపించి తాను పోగొట్టుకున్న వస్తువులను సెక్యూరిటీ, సూపర్వైజర్ల, డీసీ సమక్షంలో సదరు మహిళకు అందజేశారు. అదేవిధంగా కండక్టర్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిఎం వెంకటేశం, ఆఫీస్ సూపరిండెంట్ పద్మ శేఖర్, అసిస్ట్ మేనేజర్ పండరి ,అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్, సెక్యూరిటీ ఇంచార్జి జంగా రెడ్డి, ఈశ్వర్ రెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## అభిమానులను ఇబ్బంది పెడితే ఊరుకోను

### పోలీసులకు ఫిర్యాదు చేసిన మంచు మనోజ్



**చంద్రగిరి, జనవరి 16 (నిఘా న్యూస్):** సినిమా హీరోలకి రాజకీయ నాయకులకు అభిమానులు దేవుడిచ్చిన వరమని నా అభిమానులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోనని మంచు మనోజ్ తెలిపారు. మనోజ్ అనుచరులు పళణి, వినాయక లు తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారని, మంచు మనోజ్ వెనక తిరగకూడదని మమ్మల్ని బెదిరించినారని అడిగినందుకు మంచు విష్ణు అనుచరులు మాపై దాడి చేసినట్లు గురువారం చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం మంచు మనోజ్ విలేకరులతో మాట్లాడుతూ గొడవ జరగడం నిజంగా చాలా బాధాకరమైన విషయం కానీ జరుగుతుంది. వాస్తవానికి అభిమానులు అనేది దేవుడిచ్చిన వరం అని మంచు మనోజ్ పేర్కొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ



**హైదరాబాద్, జనవరి 16 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ పరిధిలోని పారిశ్రామిక ఏరియాలో రోటరీ క్లబ్ కంపెనీలో ప్రముఖ పారిశ్రామిక వేత్త బబ్బురి బాలరాజు గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి 20 మంది మహిళల కు కుట్టు మిషన్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు. మహిళకు ఎంతగానో ఉపయోగపడుతోందని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్, దేవేందర్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని క్లినిక్ ల మూసివేత

### పలు గ్రామాలలో జిల్లా వైద్యాధికారి రజిత ఆధ్వర్యంలో సోదాలు



**వేములవాడ, జనవరి 16 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలోని గాంధీ నగర్ లోని శ్రీలక్ష్మీ ప్రసన్న ల్యాబ్, మహేష్ క్లినిక్, రవీందర్ క్లినిక్ లను, అలాగే వట్టెంలా గ్రామంలోని ఓ క్లినిక్ తో పాటు పలు గ్రామాలలో జిల్లా వైద్యాధికారి రజిత ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. వేములవాడ పట్టణంలో ఎమ్మార్వో మహేష్ తో పాటు స్థానిక పోలీసుల సహాయంతో గాంధీ నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మూడు క్లినిక్ లను అధికారులు సీజ్ చేశారు. నాంపల్లి గ్రామంలోని ఓ క్లినిక్ ను కూడా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారన్న కారణంతో సీజ్ చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా కూడా పలు గ్రామాలలో ఆర్ఎంపి క్లినిక్లను అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఆర్ఎంపీలు అర్హత లేకుండా ఆస్పత్రి నిర్వహిస్తూ ప్రజలకు వైద్యం చేస్తున్నారని, దీనివల్ల ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని అధికారులు తెలిపారు. అర్హత లేకుండా క్లినిక్లను నిర్వహిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. కాగా జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీల క్లినిక్ ల పై దాడులు జరగడంతో గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు అయోమయానికి గురవుతున్నారు.

# అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యం

- శ్రీకాళహస్తి కేవీకేలో మెరుగైన క్రీడావసతులు ఏర్పాటు
- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, జనవరి 16 (నిఘా న్యూస్):** క్రీడలకు రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఏపీని క్రీడాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. శ్రీకాళహస్తిలో గత కొన్నేళ్లుగా నిర్వహణకు దూరంగా ఉన్న క్రీడా వికాస కేంద్రాన్ని వీరిరువురూ కలిసి గురువారం పునఃప్రారంభించారు. తొలుత క్రీడావికాస కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్, యోగా హాల్, మల్టీపర్పస్ జిమ్, క్రీడాపరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ గత అక్టోబర్ నెలలో శ్రీకాళహస్తిలోని క్రీడా వికాస కేంద్రాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి సందర్శించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన కేవీకేను క్రీడాకారులు వినియోగించుకోలేక పోయారన్నారు. మేము పరిశీలించిన తక్షణమే కేవీకేను వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. స్పోర్ట్స్ అథారిటీ, స్థానిక ఎమ్మెల్యే సమన్వయంతో ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించి క్రీడావికాసకేంద్రంలో మెరుగైన క్రీడావసతులను ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలోని క్రీడాకారులు, విద్యార్థులందరికీ ఉపయోగకరంగా క్రీడా వికాస కేంద్రాన్ని అభివృద్ధి చేశామన్నారు. క్రీడాకారుల భవిష్యత్తు పట్ల శాప్ చిత్తశుద్ధితో ఉందని, వారికి మెరుగైన క్రీడావసతులను కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. క్రీడాంధ్రప్రదేశే లక్ష్యంగా దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను 2శాతం నుంచి 3శాతానికి పెంచామన్నారు. అలాగే క్రీడాకారుల ప్రోత్సాహకాలను భారీగా పెంచిన ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడు కే.దక్కుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే ఉద్దేశంతో ఏపీలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ క్రీడా సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. 2027లో ఏపీలో నేషనల్స్ నిర్వహించే దిశగా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారని వివరించారు. ముఖ్యంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే సంకల్పంతో ప్రతీ పాఠశాలలోనూ స్కూల్స్ గ్రౌండ్స్ ఏర్పాటు చేయాలని జీవో తీసుకొచ్చిన ఏకైక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని కొనియాడారు. అలాగే క్రీడాకారులకు నాణ్యమైన క్రీడాపరికరాలు, క్రీడాదుస్తులను పంపిణీ చేసే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. దానికిఅనుగుణంగా ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడావసతులను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు కూడా అత్యుత్తమంగా రాణించాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అలాగే శాప్ నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వెల్లడించారు. టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన క్రీడావికాస కేంద్రాలను గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80శాతం నుంచి 90శాతం వరకూ పూర్తయిన కేవీకేలను పట్టించుకోకుండా వదిలేశారన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం క్రీడా వికాస కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దానిలో భాగంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు అనేక జిల్లాల్లో పర్యటించి కేవీకేల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం క్రీడలపట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. శాప్ ఆధ్వర్యంలో ఏపీలో క్రీడారంగానికి పూర్వవైభవం చేకూరుతుందని,అలాగే క్రీడాకారుల భవిష్యత్తుకు రాష్ట్రప్రభుత్వం భరోసాను కల్పిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్జాతీయస్థాయిలో మన క్రీడాకారులు పాల్గొనాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, విద్యాశాఖ మంత్రి లోకేష్ సూచనల మేరకు తిరుపతి జిల్లాను క్రీడాహబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం సంతోషకరమని, క్రీడాభివృద్ధికి ఎమ్మెల్యేగా నావంతు పూర్తి సహాయ సహకారాలు స్పోర్ట్స్ అథారిటీకి అందిస్తానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అతి తక్కువ సమయంలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని క్రీడాకారులకు క్రీడావికాసకేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. క్రీడాకారులు కూడా ఈ కేవీకేలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో అత్యుత్తమంగా రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముందు శాప్ ఛైర్మన్ రవినాయుడు,ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, స్థానిక ముఖ్యనాయకులతో కలిసి బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకోర్టులను ప్రారంభించారు.

# ఎమ్మెల్యే ఇంటి దారిలో అడ్డదిడ్డంగా రోడ్డు ఏర్పాటు

### కింద పడుతూ ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు



**అంబర్ పేట, జనవరి 16 (నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా గోల్నాక వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్రధాన రహదారిని లింకు రోడ్లకు సమాంతరంగా ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి నుండి లింకు రోడ్లకు రాకపోకలు సాగించడానికి వీలుగా ఏర్పాటు చేయాల్సిన రోడ్డును ఫ్లై ఓవర్ కాంట్రాక్టర్ ఎత్తుగా ఏర్పాటు చేశాడని వారు తెలిపారు. దీంతో చుట్టుపక్కల బస్తీలకు వెళ్లేటప్పుడు వాహనాలు అదుపుతప్పి కింద పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు అంటున్నారు. ప్రధానంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఇంటికి వెళ్లే దారిలో, సాయిబాబా దేవాలయానికి వెళ్లే దారిలో రోడ్డును ఎత్తుగా ఏర్పాటు చేశారని వాహనదారులు తెలిపారు. ఈ రోడ్డును అడ్డదిడ్డంగా ఏర్పాటు చేయడం వలన రహదారి ఇరువైపులా ఉన్న దుకాణాల్లోకి వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయని వారు చెప్పారు. ఈ దారిలో వెళ్లేటప్పుడు వాహనాలు కింద పడుతూ వాహన చోదకులు గాయాల పాలవుతున్నారని, ఈ విషయమై ఫ్లైఓవర్ కాంట్రాక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అథారిటీ, జిహెచ్ఎంసి ఉన్నతాధికారుల స్పందించి రోడ్డును లింక్ రోడ్లకు సమాంతరంగా ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# నంద్యాలలో బిఎస్ఎన్ఎల్ టవర్ల అభివృద్ధికి కృషి




### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**కర్నూలు, జనవరి 16 (నిఘా న్యూస్):** బిఎస్ఎన్ఎల్ కర్నూల్ బిజినెస్ ఏరియా టెలికాం అడ్వైజరీ కమిటీ 2024- 26 రెండు సంవత్సరాల కాలానికి మొదటి సమావేశం స్థానిక బిఎస్ఎన్ఎల్ భవన్ నందు గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు లు హాజరయ్యారు. నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంలో టెలికాం సేవలను అభివృద్ధి చేస్తామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. అదేవిధంగా ఇటీవల నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం నుంచి నియమించిన టెలికాం అడ్వైజరీ కమిటీ (టిఏసి) మెంబర్లు పెరుమాళ్ళ విజయ్ కుమార్, మోమిన్ గౌస్ లాజం, చింతిబోయిన శ్రీనివాసులు, ఆడిక మధు, కురువ రమేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం టెలికాం రంగానికి ఎంతగానో సపోర్టు చేస్తున్నదని, అత్యధిక బడ్జెట్ను బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి కేటాయించిందని తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు మొబైల్ సిగ్నల్ అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ముఖ్యంగా రోళ్ళపాడు లాంటి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పర్యాటక ప్రాంతాలకు త్వరలో మొబైల్ టవర్లను ఏర్పాటు చేయించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.రాజేశ్వర రావు, ఐఎఫ్ఏడి శ్రీలత, ఏజీఎం ఆపరేషన్ పి.శ్రీనివాసరావు, ఏజీఎం అడ్మిన్ వి.శ్రీను నాయక్, ఏజీఎం డోన్ జి.నారాయణస్వామి, ఏజీఎం మొబైల్ ఇన్స్టాలేషన్ ఎన్.చంద్రశేఖర్, ఏజీఎం ట్రాన్స్మిషన్ జివి.మురళీకృష్ణ, ఏజీఎం ప్లానింగ్ వి.జాన్సన్, ఇతర బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మీర్పేట్ లో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

### బిజెపి నాయకులు అందెల శ్రీరాములు యాదవ్



**బాలాపూర్, జనవరి 16 (నిఘా న్యూస్):** మీర్పేట్ కార్పొరేషన్ లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ గెలిచే విధంగా పార్టీని పటిష్ట పరచాలని నూతనంగా నియమించిన బీజేపీ పార్టీ ఇరువురు అధ్యక్షులకు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ సూచించారు. గురువారం మీర్పేట్, జిల్లెల్ గూడకు నియమితులైన బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ లు నాదర్ గుల్ లోని బిజెపి కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగావారికి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందేలా చూడాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, పార్టీ సీనియర్ నాయకుల సలహాలను తీసుకొని పార్టీని ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కీసర జమున కృష్ణారెడ్డి, ఏ భీమ్రాజ్, శ్యాంసుందర్, తులసి వెంకటేష్, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, కార్తీక్, సాగర్, రుద్ర వెంకటేష్, పాలెం నరేంద్ర గౌడ్, శ్రీనివాస్ చారి, కృష్ణమాచారి, స్వర్ణాచారి, ప్రభాకర్ చారి, బ్రహ్మాచారి, రమేష్, చందు, గోపాల్, సత్తయ్య, మారుతి, భాస్కర్ చారి, అనిల్, జయపాల్ రెడ్డి, రాము చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలి

### ఘట్ కేసర్ ఇన్స్పెక్టర్ పరశురాం



**ఘట్ కేసర్, జనవరి 16 (నిఘా న్యూస్):** ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలని ఘట్కేసర్ సిఐ పరశురాం సూచించారు. ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐలు ఇంద్రారెడ్డి మహేందర్ మిస్పెల్ గా పదోన్నతి పొంది శిక్ష పూర్తి చేసుకొని వచ్చిన వారికి, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో వారికి ఘనంగా స్వాగతం పలికి, శాలువ కప్పి పూలమాలలతో సత్కరించారు. ఎస్ఐ శిక్షణ సమయంలో ఎస్సై ఇంద్రారెడ్డి ఉత్తమ అవుట్ రోడ్ ఉత్తమ ఆల్ రౌండర్ ఉత్తమ ఫైరర్ గా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రశంస పత్రాలను అందుకున్నారని, సీఐ పరశురాం అభినందించారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణే కర్తవ్యంగా నిరంతరం పనిచేసే ప్రజలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు ప్రభాకర్ రెడ్డి, నరసింహ, శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిభక్తులకు అన్న ప్రసాద వితరణ



**అంబర్ పేట, జనవరి 16 (నిఘా న్యూస్):** గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిల్ప కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు కలిదిండి రామరాజు, కోశాధికారి సంతోష్, మేనేజర్ గోవింద్ రాజ్, అంజలి దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ లో ప్రతి గురువారం మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకునే వారు, దేవాలయ కమిటీని సంప్రదించాలని వారు కోరారు.

## మృతుని కుటుంబానికి అరుణ్ పటేల్ సాయం



**హబ్సిగూడ, జనవరి 16 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ నవరంగ్ గూడ కి చెందిన జాజిమోగాలా బాబు (బాబులు) అకాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆయన నివాసానికి వెళ్లి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ సెక్రటరీ సబ్బీర్, గౌస్, పరన్, డీజే రాజు, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి దహన సంస్కారాలు

### కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట, జనవరి 16 (నిఘా న్యూస్):** స్థానిక సంత మార్కెట్ లో గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి తన సొంత ఖర్చులతో దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన వారు మరణించక తప్పదని మరణించిన ప్రతి వ్యక్తి ఆ పరమాత్మని సన్నిధికి చేరుకుంటామని అన్నారు. జగ్గంపేట సంత మార్కెట్లో గుర్తు తెలియని వ్యక్తి మరణించారని తెలియడంతో పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించి వారి ఆత్మ శాంతి చేకూరాలని హిందూ శాస్త్ర ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ధర్మాన్ని కాపాడండి ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుంది అనే నినాదంతో సనాతన ధర్మం కోసం భారతీయ ధర్మ పరిషత్ పనిచేస్తుందని మెట్ట ప్రాంతంలో ఎక్కడైనా అనాథలు చనిపోతే వారి దాహన సంస్కారాలు మా సొంత ఖర్చులతో నిర్వహిస్తామని అన్నారు. గత ఏడు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సేవా రత్న బిరుదు అందుకున్న ఆయన ఆ బిరుదుకు సార్థకత చేకూరుస్తూ అనేక రకాల సేవలందిస్తున్న నాగేంద్ర చౌదరిని పలువురు అభినందించారు.

## శబరికి బయలుదేరిన స్వాములు



**వరంగల్, జనవరి 16 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగసాయిపేట 42వ డివిజన్లో భద్రకాళి సాయిబాబా ప్రధాన పూజారి అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం మేర వాడ శ్రీ భవాని శంకర ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టే కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడి కట్టుకున్న అయ్యప్ప గురు స్వాములు బూర సంతోష్ కుసుమ రాజసమ్మయ్య శంకేసి కిరణ్ మిట్టపల్లి సృజన్ కుమార్ తదితరులు ఇరుముడి కట్టుకొని శబరిమలైకు విమాన ప్రయాణం లో బయలుదేరి శుక్రవారం అయ్యప్ప దర్శనం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుముడి కట్టుకున్న కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో అభివృద్ధి పనులు ప్రారంభం

మేడ్చల్, జనవరి 16 (నిఘా న్యూస్): జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం నుండి రాష్ట్రంలో రైతులకు ఎకరాకు రూ.6వేల రైతు భరోసా,అర్హులైన ఇళ్ల స్థలం ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం అమలుపరుస్తుందని రాష్ట్ర చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలో రూ.44కోట్ల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి ప్రారంభం ప్రారంభించారు.మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వజ్రేష్ యాదవ్ తో కలిసి కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రూ.38 కోట్ల అమృత్ పథకం నిధులతో 5 మంచినీటి ట్యాంకులు, రూ.6కోట్ల నిధులతో అంతర్గత సీసీ రోడ్లు, యూజీడీలు, రూ.25లక్షల నిధులతో తుమ్మ చెరువు కట్టకు కంచె పనులను తదితరాలను చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో



ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలలో ఎకరాకు రూ.6వేలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు పథకాలు అమలు చేయబోతున్నామని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ లేని విధంగా అమలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ బొంగునూరి



ప్రభాకర్ రెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,జగన్ గౌడ్,ఆయా పార్టీల మండల అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ యాదవ్,వేముల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ యాదవ్,రమణారెడ్డి,శ్రీశైలం యాదవ్, శైలజ హరినాథ్, అమరం మోహన్ రెడ్డి,కౌన్సిలర్లు,కమిషనర్ నాగిరెడ్డి, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



పాకాల, జనవరి 16 (నిఘా న్యూస్): పాకాల మండలం మద్దినాయనపల్లి పంచాయతీ మద్దినాయనపల్లి గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలలో నిర్వహించిన కూటమి క్రికెట్ ఫైనల్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరైనారు. అనంతరం మద్దినాయనపల్లి గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కూటమి క్రికెట్ ఫైనల్స్ ను ఎమ్మెల్యే పులివర్తి నాని వీక్షించారు. కూటమి క్రికెట్ ఫైనల్స్ విజేతలకు విన్నర్లకు 9,999 రూపాయలు, రన్నర్లకు 7,777కు నగదును ఎమ్మెల్యే పులివర్తి నాని బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి క్రికెట్ ఫైనల్స్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మల్లికార్జున, గోపినాథ్ రెడ్డి,హరీష్, గ్రామస్తులు,కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత ఉండాలి



బాలాపూర్, జనవరి 16 (నిఘా న్యూస్): ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ సర్వే పారదర్శకంగా ఉండాలని, దరఖాస్తు దారుల ఇంటికి వెళ్లి నియమ నిబంధన ప్రకారం లబ్ధిదారులను గుర్తించాలని ఫీల్డ్ ఆఫీసర్లకు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.సరస్వతి అధికారులకు సూచించారు. గురువారం ప్రారంభమైన సర్వేలో భాగంగా కార్పొరేషన్ 25వ డివిజన్లో రాజీవ్ గృహకల్పలో జరుగుతున్న సర్వే ప్రక్రియను ఆమె పరిశీలించారు.

## బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన రజక సంఘం నేతలు



మేడ్చల్, జనవరి 16 (నిఘా న్యూస్): రాష్ట్ర రజక సంఘాల జేఏసీ చైర్మన్ పంజగారి ఆంజనేయులు గురువారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో చాకలి,రజక అనే పదాలు ఉంచి దోబి అనే పేరును తొలగించాలని కోరినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఇతర రాష్ట్రాలకు చెందిన దోబీలు కార్పొరేట్ సంస్థల పేరుతో లాండ్రీలు, దోబీ లెట్లు పేరుతో చలామణి అవుతున్నారని తెలిపారు. దానివల్ల రాష్ట్రంలోని రజక జాతి ఉనికిని కోల్పోవాల్సి వస్తుందని వెంటనే ధోబి పదాన్ని తొలగించాలని వివరించినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్గంటి విఠల్,జిల్లా ఉపాధ్యక్షులు మలిగ యుగపతి,జంగయ్య, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రంగారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం,పాండు,శ్రీనివాస్ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణకు మాత్రలు: తహీనత



మాడుగల, జనవరి 16 (నిఘా న్యూస్): రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందిస్తున్నట్లు ఆశా కార్యకర్త చిలకమ్మ తెలిపారు. గురువారం మాడుగుల మండలంలోని నెయ్యాల బందలో ఐదు నుంచి పది సంవత్సరాల వయసున్న పిల్లల చేత ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు మింగించినట్లు తెలిపారు. సమాజం కోసం పోషకాహారం తీసుకోవడం తో పాటు అదనంగా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు.

## నేడు చెంగిచెర్ల డిపోలో డయల్ యువర్ మేనేజర్



చెంగిచెర్ల, జనవరి 16 (నిఘా న్యూస్): ప్రయాణికుల నుండి సలహాలు, సూచనల కొరకు నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో గురువారం ఆమె మాట్లాడుతు చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికులు రవాణా సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలపై సలహాలు, సూచనలు తెలియజేసేందుకు గాను డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. శుక్రవారం మద్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు డిపో మేనేజర్ ఫోన్ నెంబర్ 78930 88433 కు కాల్ చేసి సలహాలు, సూచనలు చేయాలన్నారు. డిపో పరిధిలోని అయా రూట్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సూచనలు స్వీకరిస్తామని ఆమె తెలిపారు.

## దమ్మపేటలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

దమ్మపేట, జనవరి 16 (నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ దమ్మపేట మండలం, ములకలపల్లి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా దమ్మపేట మండలం పూసుకుంట, కట్టుకూరు గ్రామాల కొండరెడ్ల ఆవాసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొండ రెడ్ల జీవన విధానం వారి అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను అక్కడ గిరిజనులతో మాట్లాడి తెలుసుకున్నారు. కొండరెడ్ల అభివృద్ధికి వారి జీవన స్థితిగతులు మెరుగు పరచడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పి హెచ్సీలో అందుబాటులో ఉన్న మందులు వివరాలను అక్కడున్న వైద్యులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీలో రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని ఆదేశించారు. పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు 100శాతం పూర్తయ్యే



విధంగా చూడాలన్నారు. మాతా శిశు సంరక్షణ చర్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం రామానుజయపురం లో ఉన్నటువంటి ఇటుకల తయారీ కేంద్రాన్ని నర్సరీని కలెక్టర్ సందర్శించారు. నర్సరీ లో పెంచుతున్న మొక్కలు వివరాలను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లు సేవా దృక్పథంతో విధులు నిర్వహించాలి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య

వికారాబాద్, జనవరి 16 (నిఘా న్యూస్): డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయానుసారంగా వీధులకు హాజరై అంకిత భావంతో విధులు నిర్వహించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య వెల్లడించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య వివిధ వైద్య విభాగాలలో పర్యటించి రోగులకు వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్య నిపుణులతో, డాక్టర్లతో మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే రోగులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటల పాటు రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ప్రజలు సైతం ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 14వ తేదీన గుండెపోటుతో ఆర్.ఎం.ఓ డాక్టర్ చందర్ మరణించడంతో సంతాప సభ కార్యక్రమం నిర్వహించి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ



ఆర్. ఎం.ఓ డాక్టర్ చందర్ లేక పోవడంతో ఆరోగ్య కేంద్రం పరిపాలన విభాగం, వార్డులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల విషయంలో పర్యవేక్షణకు తనకు కష్టతరమవుతుందని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. త్వరితగతిన డి.ఎం.ఈ ఉన్నత వైద్యాధికారులు నూతన ఆర్.ఎం.ఓ ను నియమిస్తారని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి యువత అన్ని రంగాల్లో అధిగమించాలి





### ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

చింతూరు, జనవరి 16 (నిఘా న్యూస్): ఆదివాసి యువత అన్ని రంగాల్లో అధిగమించాలని, యువత విద్యలో క్రీడల్లో రాణించాలని, నేటి యువత దేశానికి వెన్నెముకగా ఉంటుందని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఉద్ఘాటించారు. కుమ్మూరు గ్రామంలో సంక్రాంతి సంబరాల నేపథ్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన వివిధ రకాల క్రీడా కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులను అందజేసేందుకు ముఖ్యఅతిథిగా జమాల్ ఖాన్ ను ఆహ్వానించారు. ముగ్గుల పోటీ, వాలీబాల్, కుర్చీలాట, డాన్స్ పోటీలలో విజేతలైన వారికి జమాల్ ఖాన్ మరియు గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ యువతను ఉద్దేశించే మాట్లాడుతూ ఆదివాసి యువత అన్ని రంగాల్లో రాణించాలని, అవిద్య వెనుకబాటు తనం అమాయకత్వం వంటి అంధకారం నుండి బయటకు రావాలని సాంకేతిక రంగంలో వృత్తి నైపుణ్యంలో యువత దూసుకుపోవాలన్నారు. స్థానిక సమస్యలపై కుమ్మూరు మామిళ్ల గూడెం ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని జెకెసి ట్రస్ట్ ద్వారా ఆ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రచ్చబండ, అంగన్వాడి సెంటర్ కోసం గ్రామస్తులు కోరగా వాటిని కూడా ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి వరకు ఆదివాసీ యువత ఆటల్లో ఉన్నత స్థాయికి వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం గ్రామస్తులు ఉపాధ్యాయులు జమాల్ ఖాన్ ను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్యామల బుచ్చయ్య, పిసా సంఘం అధ్యక్షులు, ఉపాధ్యాయులు సోడే నారాయణ, భద్రయ్య నాయకులు అనిగి చంద్రయ్య, ముత్యాల శ్రీరామ్, పి.సాల్మన్ రాజు, కుర్సం వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేటలో కొత్త రేషన్ కార్డుల సర్వే ప్రారంభం

అంబర్ పేట జనవరి 16(నిఘా న్యూస్) పౌరసరఫరాల శాఖ అంబర్ పేట సర్కిల్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల జారీ కోసం అధికారులు క్షేత్రస్థాయి సర్వే ప్రారంభించారు. ఈ సర్కిల్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల 2,885 దరఖాస్తులు వచ్చాయి. దీనికి సంబంధించి గురువారం నుండి అధికారులు సర్వేను మొదలుపెట్టారు. ఈ నెల 21వ తేదీ వరకు సర్వే కొనసాగనుంది. సర్కిల్ పరిధిలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్ పేట బాగ్ అంబర్ పేట్, హిమాయత్ నగర్ తదితర డివిజన్లలో ఈ సర్వే కొనసాగుతుంది.ప్రతి వార్డులో మూడు బృందాల చొప్పున ఈ సర్వేను చేస్తున్నాయి. ఒక్కో బృందంలో జీహెచ్ఎంసీ నుంచి ఒకరు, రెవెన్యూ నుంచి



ఒకరు, పౌరసరఫరాల శాఖ నుంచి ఒకరు చొప్పున సిబ్బంది సర్వేలో పాల్గొంటున్నారని సివిల్ సప్లై అధికారి దీప్తి తెలిపారు. అయితే దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జీహెచ్ఎంసీ కమిషనర్ కు పంపించనున్నారు. ముసాయిదా జాబితాను వార్డులో ప్రదర్శించి, చదివి వినిపించి, చర్చించిన తర్వాత కొత్త కార్డులకు ఆమోదం లభించనుంది. ఆహార భద్రత కార్డులో సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ కొత్త ఆహార భద్రత కార్డులు జారీ చేయనుంది.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

### హాజరైన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్, జనవరి 16 (నిఘా న్యూస్): మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డులో సిసి రోడ్డు పనులకు మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్, మాజి మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డులో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ వార్డులు అభివృద్ధి చెందితేనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మేడ్చల్ మున్సిపాలిటి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తుడుం గణేష్, మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటిసి, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు శైలజ, మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, కో ఆప్షన్ నవీన్ రెడ్డి, నాయకులు నాగారుజ, రాజ్ కుమార్, సురేష్ రత్నం, సైలేందర్, రఘు, అవతార్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుపై దిశా నిర్దేశం

### మండల ప్రత్యేక అధికారి వీర బుచ్చయ్య



ధర్మపురి, జనవరి 16 (నిఘా న్యూస్): ధర్మారం మండలం కటికెనపల్లి, మేడారం, ధర్మారం గ్రామ పంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి(మండల ప్రత్యేక అధికారి) వీర బుచ్చయ్య సందర్శించారు. రేషన్ కార్డులు లేని కుటుబాల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా తగు సూచనలు జారీ చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 29 గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గ్రామ పంచాయతీలో ప్రస్తుతం నిర్వహించే 4రకాల పథకాల సర్వే విషయమై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐనాల ప్రవీణ్ కుమార్,మండల పంచాయతీ అధికారి కె.రమేష్, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొనారు.

## డాక్టర్లు సమయ పాలన పాటించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



వికారాబాద్, జనవరి 16 (నిఘా న్యూస్): డాక్టర్లు, వైద్య సిబ్బంది ఆసుపత్రి సమయపాలన పాటిస్తూ గ్రామీణ ప్రాంతాలలోని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సూచించారు. ఉదయం 9 గంటల నుంచి, సాయంత్రం నాలుగు గంటల వరకు ఆసుపత్రిలో వైద్య సేవలు కొనసాగాలని స్పష్టం చేశారు. ఆసుపత్రి సమయ వేళల్లో డాక్టర్లు వైద్య సిబ్బంది ఆసుపత్రిలలో అందుబాటులో ఉండాలన్నారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ జిల్లా పరిధిలోని కొత్తగడి, సిద్ధలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పర్యటించి డాక్టర్ కృప, డాక్టర్ సురేందర్ రెడ్డి తో సమావేశమై మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. గడువు ముగిసిన ఔషధాలను ఆసుపత్రి నుండి తొలగించాలని సూచించారు. కావలసిన ఔషధాలను ఈ ఔషధీ ద్వారా తెప్పించుకోవాలన్నారు. మహిళా ఆరోగ్య క్లినిక్ లో మహిళల సంఖ్య పెంచాలన్నారు. సమస్యలు ఏమైనా ఏర్పడితే తన దృష్టికి తేవాలని సూచించారు.



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రిటైర్డ్ డిజిపి ఆర్పి టాగూర్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి పి.ఆర్.ఓ రవి వన్ టౌన్ గోపి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

*-శ్రీకాళహస్తి, జనవరి 16 (నిఘా న్యూస్):*

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వలిగొండ, జనవరి 16 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో లయోలా పబ్లిక్ స్కూల్లో చదివిన 2003- 2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా ఇరవై సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అంతే కాకుండా తోటి మిత్రులకు సాధక బాధకాలలో తోడుంటామని, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

## తల్వార్ లతో దాడి చేసిన ఏడుగురికి రిమాండ్

### తూప్రాన్ ఎస్ఐ శివానందం



**తూప్రాన్. జనవరి 16 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లోని కేశవనగర్ లో సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో పతంగిల షాప్ వద్ద తూప్రాన్ లోని సిక్కు వర్గానికి చెందిన యువకులు తల్వార్లు, కర్రలు పట్టుకొని పతంగిల షాప్ యజమాని గణేష్ పై దాడిచేసి షాప్ ను ధ్వంసం చేసిన విషయంలో అదే రోజున దుకాణం యజమాని తుమ్మల గణేష్ పిర్యాదు మేరకు హత్యాయత్నం చేసినందున బారతీయ ఆయుద చట్టాల ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఇందులో దాడి చేసిన ప్రధాన నిందితులైన 7గురిని గురువారం తూప్రాన్ పోలీస్ లు పట్టుకొని వారి నుండి ఒక తల్వార్ ను స్వాదిన పర్చుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందని తూప్రాన్ ఎస్సై శివానందం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## రాంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులకు శంకుస్థాపన



**నాగారం, జనవరి 16 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపల్ పరిదిలోని రాంపల్లి లో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. 143.00 లక్షలతో (కోటి నలబై మూడు లక్షలు) నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, శాసన సభ సభ్యులు చామకూర మల్లారెడ్డితో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజల అవసరం దృష్టిలో ఉంచుకొని ప్రజలకోసం కోటి 43 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రారంభిస్తున్నామని ఈటల రాజేందర్ తెలిపారు. నాగారంలో ప్రజలకు నిత్యం వైద్య అందించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, వివిద వార్డ్ ల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధికారులు, ఆరోగ్య శాఖ అదికారులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

### స్మశాన వాటికలో.. శివుడు సత్య హరిశ్చంద్ర విగ్రహాల ఏర్పాటు

#### తల్లి దండ్రుల జ్ఞాపకార్థం విగ్రహాలను నిర్మించిన కౌన్సిలర్ గణేష్



**మేడ్చల్, జనవరి 16 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డులోని స్మశాన వాటికలో తుడుం లచ్చయ్య, తుడుం కమలమ్మల జ్ఞాపకార్థం కుమారుడు స్థానిక కౌన్సిలర్ తుడుం గణేష్ ఏర్పాటు చేసిన శివుడి, సత్యహరిచంద్రుల విగ్రహాలను గురువారం తుడుం గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ 4వ వార్డులోని స్మశాన వాటికల వద్ద పరిశుభ్రతగా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. స్మశాన వాటికలో దహణ సంస్కరణలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం స్నానాల గదులు, దోబిఘాట్ లను మెరుగు పర్చడం జరిగిందని తెలిపారు. అధేవిదంగా స్మశాన వాటికలో తమ అమ్మ నాన్నల జ్ఞాపకార్థంగా శివుడి, సత్య హారిచంద్రుల విగ్రహాలను నిర్మించుకొని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### అనుమతి లేకుండా ధర్నా చేసిన వారిపై కేసు నమోదు

**మధిర, జనవరి 16 (నిఘా న్యూస్):** ఆత్కూర్ సర్కిల్ వద్ద అబ్బూరి సర్కిల్ అనే బోర్డును ప్రభుత్వ అధికారులు గురువారం తొలగించారు. అయితే ముందస్తు అనుమతి లేకుండా,అబ్బూరి సంధ్యారాణి, అబ్బూరి రామన్ ల ఆధ్వర్యంలో బొగ్గుల భాస్కర్ రెడ్డి బొగ్గుల వీరారెడ్డి,కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఏలూరు నాగేశ్వరరావు, చిలివేరు సాంబశివరావు,పాపట్ల రమేష్,మర్సకట్ల స్వర్ణాకర్, మీనుగు శంకర్,ఇంకా కొంతమంది అక్రమ సంఘంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన వారిపై పలు సెక్షన్ల కింద మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో సుమోటో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సంధ్య తెలిపారు.

# నిరాధారమైన ఆరోపణలు చేస్తే గుడ్డలూడదీసి కొడతాం

## అభివృద్ధిపై మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ లేదు



**కరీంనగర్, జనవరి 16 (నిఘా న్యూస్):** దళిత బందుకు రాబందు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అని రామడుగు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ అన్నారు. గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను విమర్శిస్తే గుడ్డలూడదీసి కొడతామని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ను హెచ్చరించారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ సొంత అభివృద్ధి కే ప్రాధాన్యత ఇచ్చాడని, బూరుగుపల్లి గ్రామంలో ప్యాలెస్ లాంటి ఇంటిని నిర్మించుకున్నాడని, అభివృద్ధి అంటే సొంత అభివృద్ధి కాదని, నియోజకవర్గం అభివృద్ధి అన్న సంగతి ఆయన గుర్తుంచుకోవాలని హితవు పలికారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు ఇవ్వడానికి లక్షలాది రూపాయలు లంచం తీసుకున్న చరిత్ర రవిశంకర్ సొంతమన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఒక్క రూపాయి ఆశించకుండా కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు ఇచ్చాడని గుర్తు చేశారు. చొప్పదండి నియోజకవర్గంలో సీఐ, ఎస్సై, తహసిల్దార్ పోస్టుల కోసం అధికారులను పీడించి మరీ లక్షలాది రూపాయలను వసూలు చేసిన ఘనుడు రవిశంకర్ అని ఎద్దేవా చేశారు. సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సరైన న్యాయం జరగాలన్న సదుద్దేశంతో సిఐ,ఎస్ఐ, తాసిల్దార్ పోస్టులను పాదదర్శకంగా ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు మాత్రమే దక్కుతుందన్నారు. దళిత బంధు పథకంలో ఆర్థిక సహాయాన్ని అర్హులకు అందకుండా చేసి, మధ్యవర్తుల ద్వారా కమిషన్లు వసూలు చేసి అనర్హులకు కట్టబెట్టిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అని దుయ్యబట్టారు. చొప్పదండి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని, గ్రామాల్లో తిరగకుండా అడుగడుగునా అడ్డుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మహిళలు అన్ని రంగాల్లో హక్కుల కోసం ఉద్యమించాలి



**వలిగొండ, జనవరి 16 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం మహిళలు అన్ని రంగాల్లో ముందుండి వారి హక్కుల సాధనకై ఉద్యమించాలని చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్టు చైర్మన్ పబ్బు నారాయణ, డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడె సురేష్ లు అన్నారు. మండల పరిధిలోని గోకారం గ్రామంలో జగన్నాథం మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ నిర్వహణలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా నారాయణ,సురేష్ లు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలను వంట ఇంటికె పరిమితం చేస్తూ మహిళ అంటే ఇంట్లోనే ఉండే మనిషిగా చూస్తున్నారని ఇది సరైంది కాదని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని అన్నారు.దేశంలో ప్రతి నిమిషానికి పన్నెండు మంది పైన అత్యాచారాలు,దాడులు జరుగుతున్నాయని వీటిని పాలక ప్రభుత్వాలు అరికట్టాలని వారు అన్నారు. భవిష్యత్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు ప్రదానోత్సవం చేశారు. ఇందులో మొదటి బహుమతి చెర్క భవానీ,రెండవ బహుమతి రావుల మనస్విని,మూడవ బహుమతి దేశపాక లావణ్య సాధించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మద్దెల రాజయ్య,చెర్క వెంకటేశం,తుర్కపల్లి సురేందర్,పబ్బు యాదగిరి,దేశపాక బాబు,నారి జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆసుపత్రి సిబ్బంది క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్, జనవరి 16 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని ఎంజీఎం ఆసుపత్రి నందు గురువారం నాలుగవ తరగతి కేంద్ర సంఘం సహా అధ్యక్షులు దాస్య నాయక్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంజీఎం సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఎంజీఎం ఆసుపత్రిలో నాలుగవ తరగతి ఉద్యోగులు చేస్తున్న సేవల వలన పేషెంట్లకు సకాలంలో వైద్య సేవలు పొందుతున్నారు అని తెలిపారు అదేవిదంగా నాలుగవ తరగతి ఉద్యోగులు ఎంజీఎం కు వచ్చే పేద ప్రజలకు మానవియ కోణంలో సహాయం చేయాలని కోరారు. క్లాస్ ఫోర్త్ రాష్ట్ర సహా అధ్యక్షులు ఎల్ దాస్య నాయక్ మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సూపరిం డెంట్ కృషి చేయాలని కోరారు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ జిల్లాలోని అందరు ఉద్యోగులు కలిసి మెలిసి ఉండి తమ సమస్యలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏడి ఎండి ఇస్మాయిల్ తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సాంబయ్య, భానుప్రకాష్, మల్లేశం, టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సిటీ అధ్యక్షులు శంకేశి రాజేష్, జిల్లా బాధ్యులు దుర్గారావు, సత్యనారాయణ, వంశిదర్ బాబు, నాగేశ్వరావు, కిషన్, క్లాస్ ఫోర్త్ సంఘం జిల్లా బాధ్యులు లక్ష్మీకాంతం, విజయ్, మనిల, శ్రీకాంత్, సంతోష్, రమణ, అజయ్, రాజేంద్ర ప్రసాద్, మురళి, మదు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**పలమనేరు, జనవరి 16 (నిఘా న్యూస్):** పలమనేరు మండలం ముసలి మడుగు గ్రామానికి చెందిన దళిత శివకుమార్, షమీర్ చేతిలో దారుణ హత్యకు గురి అయిన విషయం పాఠకులకు విధితమే. మృతుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టి అనాథులైన అతని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరుతూ గురువారం పలమనేరు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డి.వి. మునిరత్నం, ఎల్. సుబ్రహ్మణ్యం, శివాడి గోవిందు, డి.ప్రమీళ, కత్తి శ్రీనివాసులు, మురళి, టి.మణిలు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ షమీర్ ను బెయిల్ రాకుండా జైల్లోనే ఉండేటట్లు చూడాలని, అతనికి సహకరించిన మిగతా వారిని అరెస్ట్ చేయాలని, మృతుని కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం, పట్టణంలో ఇంటి స్థలం, జీవనోపాధి కోసం ఐదు,ఎకరాలు వ్యవసాయ భూమి,ఇద్దరు పిల్లలను గురుకుల పాఠశాలలో డిగ్రీ వరకు ఉచిత విద్య,ఆ కుటుంబానికి మూడు నెలల పాటు నిత్యవసర సరుకులు అందించాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు సమర్పించారు. ఈ విషయంపై తాసిల్దార్ స్పందిస్తూ ఇందుకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని, ప్రభుత్వంపై అధికారుల ఆదేశాల మేరకు సహాయ సహకారాలు అందించడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

# అర్హులైన వారికి రేషన్ కార్డులు అందజేయాలి

## సిపిఐ మండల కార్యదర్శి ఆనందరావు



**బోనకల్, జనవరి 16 (నిఘా న్యూస్):** ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సహాయ కార్యదర్శి జక్కుల రామారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని సర్వేలో పేర్లు నమోదు కాలేదని, కేవలం వారి తల్లిదండ్రుల రేషన్ కార్డులలో పేర్లు తొలగించుకున్న వారివే ఉన్నాయని అన్నారు.వివాహం జరిగి పేర్లు తొలగించుకున్న వారికే రేషనన్ కార్డులు సర్వే చేయడం అమానుషమని అన్నారు. వివాహం చేసుకున్న నూతన దంపతులు నేటికి ఐదేళ్లు నుండి పదేళ్లు గడుస్తున్నా నేటికి రేషన్ కార్డులు అందలేదని అవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తుదారులకు సర్వేలో పేర్లు నమోదులో ఉన్నవారికి సగానికి సగం మాత్రమే ఉన్నాయని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులు మంజూరు చేయలేదని,ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి కోర్రీలు పెట్టకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. లేని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ లిస్టులో ఉన్న దళితుల భూములు తిరిగి ఇవ్వాలి

## సిపిఐ నేతల డిమాండ్



**వేములవాడ, జనవరి 16 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్లజిల్లా,వేములవాడ నియోజకవర్గంలో, గత బిఆరెస్ ప్రభుత్వం దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని,దళితుల స్థలాలు లాక్కోవడం జరిగిందని.వేములవాడ ఎల్లమ్మగుడి పక్కన దళితులకు చెందిన స్థలన్ని బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని, తిప్పాపూర్ భూడిద కుంటలో 33 ఎకరాల స్థలం గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తే, సాగు చేసుకుంటున్న వాటిని లాక్కోవడం జరిగిందని, నాంపల్లి పల్లగుట్టలో ఎస్ సి ఎస్ టి మైనారిటీ కులాలకు చెందిన స్థలాలు లాక్కోవడం జరిగిందని, మర్రిపెల్లిలో దళితులకు ఇచ్చిన స్థలాలు ను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని వెంటనే రైతులకు, దళిత, మైనారిటీ కులాలకు ఇవ్వాలని,కొండంచేరువులో 80 ఎకరాలు పోడు చెసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,సనుగుల ఎస్టీలపైన పెట్టిన కేసులను పూర్తిస్థాయిలో ఎత్తివేసి పోడు స్థలాల పట్టాలు ఇవ్వాలని,సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి. రాములు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సర్వే చేసి రైతుల స్థలాలు రైతులకు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎల్ల దేవరాజు,కోరేపు శ్రీను, కోరేపు. క్రాంతి, తుమ్మ. లక్ష్మన్, పెంట. మల్లయ్య తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



నాగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త ఈమని వెంకటేశ్వర్లు తనయులు శ్రావ్య మేఘనను ఆశీర్వదించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య. వారి వెంట తెదేపా రాష్ట్ర నాయకులు వెన్నా సాంబశివరెడ్డి రాష్ట్ర మైనార్టీ నాయకులు పిఎస్కే మస్తాన్ షరీఫ్ వెన్నా వెంకట్ రెడ్డి టి.కిచ్చారెడ్డి బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం మండల బీసీ నేత గుంజ గంగారావు తమ్మిశెట్టి సత్యనారాయణ ఎన్.హనుమంతు నాయక్ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎన్.నాగమణి బాయి తదితరులు ఉన్నారు.

*-బెల్లంకొండ, జనవరి 16 (నిఘా న్యూస్):*

## ప్రతీ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరగాలి

### జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర



**వికారాబాద్, జనవరి 16 (నిఘా న్యూస్):** జిల్లా పరిధిలోని ప్రతి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరగాలని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ వై.పవిత్ర వెల్లడించారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా పరిధిలోని దోమ, చిట్యాల, కుల్కచర్ల గ్రామాలకు జిల్లా మాత శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర పర్యటించి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులకు సందర్శించి డాక్టర్లతో, వైద్య సిబ్బందితో సమావేశమై మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం, శుక్రవారం ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించాలన్నారు. అవసరమగు మాత్రలు, అవసరం మేరకు పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు జరిగితేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టం చేశారు.

## ప్రముఖ సమాజ సేవకుడు కృష్ణకు సేవారత్న అవార్డు



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 16 (నిఘా న్యూస్):** భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాల సందర్భంగా వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన ప్రముఖులకు సేవ రత్న అవార్డులను ప్రసిడెంట్ సతిష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవకులు సేవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మూల కృష్ణ గౌడ్ రైతులకు వ్యవసాయ రంగంలో చేస్తున్న వినూత్న సేవలకు గుర్తింపుగా సేవారత్న అవార్డును అందజేస్తూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా మూల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తన సేవలకు గుర్తింపుగా స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలలో తనకు సేవారత్న అవార్డును ప్రధానం చేసిన భారత్ వికాస్ కార్యవర్గానికి అధ్యక్ష, కార్యదర్శులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ నాగరాజు, ఫైనాన్స్ సెక్రటరీ మాధవి లత, కన్వీనర్లు నరసింహ చారి, నరసింహారావు, మహిళా ప్రముఖ్ అంబికా సురేంద్ర, రీజనల్ చైర్మన్లు బాబురావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్కూర్ రింగ్ సర్కిల్ కు...

### అబ్బూరి పేరు తొలగించడం సబబు కాదు



**మధిర, జనవరి 16 (నిఘా న్యూస్):** మండల పరిది ఆత్కూర్ రింగ్ సర్కిల్ కి అమరజీవి అబ్బూరి రామకృష్ణ పేరు ఆ గ్రామ ప్రజలు ఆయన అందించిన సేవలకు గుర్తుగా సర్కిల్ కి పేరు పెడితే ఆ పేరును తొలగించటం ఏ మాత్రం సబబు కాదని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి అన్నారు.గురువారం ఆత్కూర్ రింగ్ సెంటర్ కి ఆత్కూర్ గ్రామ మాజీ సర్పంచి అమరజీవి అబ్బూరి రామకృష్ణ ప్రభుత్వ అనుమతులు లేకుండా సర్కిల్ కి పేరు పెట్టారని ఆ పేరుని తొలగించారు.ఈ నేపథ్యంలో బిజెపి సంఘీభావం తెలుపుతూ ఆత్కూరు సర్కిల్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ,ఆత్కూరు గ్రామ ప్రజలు ఆ గ్రామానికి అందించిన సేవలకు గుర్తుగా సర్కిల్ కి ప్రజలు ఏర్పాటు చేసిన అబ్బూరు రామకృష్ణ పేరుని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించడం దుర్మార్గమన్నారు.తొలగించిన అబ్బూరి రామకృష్ణ పేరుని మళ్లీ ఆత్కూర్ సర్కిల్ కి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,బీజేపీ పట్టణ అధ్యక్షులు బాపట్ల రమేష్, మాజీ సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**మహంకాళి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి వేడుకల ఘనంగా సాగాయి.వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.**

*-మధిర, జనవరి 16 (నిఘా న్యూస్):*



## ప్రభుత్వ భూములు స్వచ్ఛందంగా అప్పగించాలి

### కలెక్టర్, జిల్లా ఎస్పీ సమక్షంలో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పగించిన కబ్జాదారు

**రాజన్న సిరిసిల్ల, జనవరి 16 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా అప్పగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన కూనవేణి నర్సయ్య గ్రామ సర్వే నెంబర్ 464/4లో గల 5ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన బుస్స లింగం గ్రామ సర్వే నెంబర్ 365/అ/2లో ఎకరం ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదరు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## గీతానగర్ కాలనీలో చైన్ స్నాచింగ్

### మహిళ మేడలో నుండి 2.5 తులాల బంగారం తెంపుకొని పారిపోయిన ఆగంతకుడు



**మల్కాజిగిరి, జనవరి16 (నిఘా న్యూస్):** నెరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధి గీతానగర్ కాలనీలో గురువారం చైన్ స్నాచింగ్ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దైద పూజిత వివాహిత మహిళ నిజామాబాద్ నివాసి. సంక్రాంతి పండుగకు గీత నగర్ లో నివాసం ఉండే తన అమ్మ ఇంటికి వచ్చింది. గురువారం మధ్యాహ్నం తన చెల్లితో కలిసి ద్విచక్ర వాహనంపై మెడికల్ షాపుకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా గీత నగర్ రోడ్డు నెంబర్ 3, 4 లోకి రాగానే వారి వెనుక నుండి ఒక గుర్తు తెలియని వ్యక్తి ద్వి చక్ర వాహనం పై వచ్చి వెనుకాల కూర్చున్న పూజిత మెడలో ఉన్న 2.5 తులాల బంగారు పుస్తెల తాడు ఆగంతకుడు తెంపుకొని పారిపోయాడని బాధితుల పిర్యాదు తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నెరేడ్ మెట్ పోలీసులు తెలిపారు.

## మందుపాతర పేలుడులో... ఇద్దరు జవాన్లకు గాయాలు



**చింతూరు, జనవరి 16 (నిఘా న్యూస్):** ఛత్తిస్ గడ్ రాష్ట్రం లోని బీజాపూర్ జిల్లా లో మందు పాత్ర పేలి 206 కోబ్రా దళానికి చెందిన ఇద్దరు జవాన్ లకు గాయలైయ్యాయి. వివరాలలోకి వెళితే బిజాపూర్ జిల్లా లోని పుట్కేల్ సి ఆర్ పి యఫ్ క్యాంపు కి చెందిన జవాన్లు కుంబింగ్ వెళుతుండుగా సుమారు. 3.8 కి. మీ. దూరం లో పేలుడు జరిగింది. ఈ పేలుడు లో మృదుల్ బర్మాన్కు రెండు కాళ్లకు, మొహమ్మద్ ఇషాక్ మోహా నికి గాయలైయ్యాయి. ఇద్దరు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. వీరద్దరినీ సమీపంలోని బాసగూడ సి ఆర్ పి యఫ్ క్యాంపులో ప్రథమ చికిత్సలు జరిపించి రాయపూర్ ప్రధాన ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు.

# సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం తగదు

### మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు ఎమ్మెల్యేల సమీక్ష



**మహబూబ్‌నగర్, జనవరి16 (నిఘా న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం లో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ప్రత్యేక అధికారి రవి, జిల్లా శాసనసభ్యులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి,అనిరుద్ రెడ్డి, వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, కూచుకుల్ల రాజేష్, మేఘా రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, కసిరెడ్డి నారాయణ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డితో కలిసి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూలంకషంగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు విజయేందిర బోయి, బదావత్ సంతోష్,ఆదర్శ్ సురభి,బి.ఎం.సంతోష్, ఆయా జిల్లాల ఆదనవు కలెక్టర్లు,అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాలకు సంబంధించి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అధికారుల బృందాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు. కార్యాచరణకు సంబంధించిన వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు వివరించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీన నాలుగు పథకాలను ప్రారంభించనుందన్నారు. పథకాల అమలు లో భాగంగా నిర్వహించే గ్రామ సభలలో ఎమ్మెల్యేలు, ఇందిరమ్మ కమిటీలను బాఘస్వాములను చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రచార లోపం, సమన్వయం లోపం ఉండకూడదన్నారు.

## గట్టు మైసమ్మ జాతర ఉత్సవాల పనులను పరిశీలించిన చైర్మన్




**ఘట్‌కేసర్, జనవరి 16 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ మండల కేంద్రంలోని శ్రీ గట్టు మైసమ్మ తల్లి జాతర ఉత్సవాల పనులను పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మన్ ముల్లంగి పావని యాదవ్. ఈ నెల 19 తారీఖున జరగబోయే గట్టికేశ్వర్ శ్రీ గట్టు మైసమ్మ తల్లి జాతర ఉత్సవాల పనులను ఆమె పరిశీలించి చూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా జరపాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులను కోరారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తున్న ఏర్పాటు చేయాలని పోలీసులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగ్యలక్ష్మి కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



**షాద్‌నగర్, జనవరి 16(నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలోనీ కోట మైసమ్మ గుడి తాళాలు ధ్వంసం చేసి హుండీ దొంగిలించిన కొనిరెడ్డి వంశి అనే వ్యక్తిని షాద్ నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దేవాలయాలు తాళాలు వేసిన ఇండ్ల ను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేశారు. ఇప్పటివరకు ఇతడిపై షాద్ నగర్ శంషాబాద్ కడ్తల్ నందిగామ కొత్తూరు మహేశ్వరం జడ్చర్ల ముసపేట్ వెల్దండ షాబాద్ పోలీస్ స్టేషన్లలో మొత్తం 24 కేసులు నమోదయ్యాయని పీడియాక్ట్ కూడా నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసులు అయినా కూడా జైలు నుండి వచ్చాక తిరిగి మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఈనెల 14వ తేదీన కోట మైసమ్మ గుడి తాళాలను పగులగొట్టి దొంగతనానికి ప్రయత్నించాడు. గుడి పూజారి విఠల్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఎట్టకేలకు నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అతడి వద్ద నుండి ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును చేదించడంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, జోహేల్ డెవిస్ సైబరాబాద్ క్రైమ్ డిసిపి నరసింహ శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ శంషాబాద్ డిసిపి రామ్ కుమార్ క్రైమెసిపి శశాంక్ రెడ్డి శంషాబాద్ ఇన్స్పెక్టర్ పవన్ సబ్ ఇన్స్పెక్టర్ అవినాష్ షాద్ నగర్ ఏసిపి రంగస్వామి పర్యవేక్షణలో షాద్ నగర్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు విచారణ అధికారి వెంకటేశ్వర్లు ఎస్ఐ శరత్ కుమార్ మోహన్ కరుణాకర్ జాకీర్ రఫీ కేసులు చేదించిన వారిలో ఉన్నారని వీరికి పై అధికారుల ఆదేశానుసారం తగిన రివార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు.

## ఎదులాబాద్‌లో గోదాదేవి నోము ఉత్సవాలు



**ఘట్‌కేసర్, జనవరి 16 (నిఘా న్యూస్):** ఎదులాబాద్ లో శ్రీ గోదాదేవి నోము ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్ గ్రామంలో శ్రీ గోదా సమేత మన్నార్ రంగనాయక స్వామి ఆలయంలో గోదా దేవి నోము గురువారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన స్వామివారి కల్యాణము అనంతరము జరిగే నోము కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. కల్యాణ మండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో నోము ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రాజగోపాలచార్యులు, పవనాచార్యులు, అత్యుత్యాచార్యులు, శ్రీ వాత్సవాచార్యులు, శ్రీపతి చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్‌లో పోలీసు స్టాల్ ఏర్పాటు

### ప్రారంభించిన నగర సిపి సివి. ఆనంద్



**హైదరాబాద్, జనవరి 16(నిఘా న్యూస్):** ట్రాఫిక్, మహిళల భద్రత, సైబర్‌క్రైమ్‌లపై అవగాహన కల్పించేందుకు నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ ట్రాఫిక్ కమిషనర్ పి.విశ్వ ప్రసాద్, ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ హైదరాబాద్ సిటీ పోలీసులు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఇతర ముఖ్యమైన సేవలకు ఉపయోగించే అధునాతన సాంకేతికతలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ స్టాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో సందర్శకులను ఆకర్షిస్తున్న ఈ ఎగ్జిబిషన్ చారిత్రక ప్రాధాన్యతను పోలీస్ కమిషనర్ వివరించారు. ఈ పోలీసు ఎగ్జిబిషన్‌ను ప్రజలు ముఖ్యంగా తమ పిల్లలతో సందర్శించి ట్రాఫిక్ భద్రత, ట్రాఫిక్ నియమాలను పాటించడంపై అవగాహన పెంచుకోవాలని సీపీ కోరారు. రోడ్డు భద్రతా విద్యను చిన్న వయస్సులోనే ప్రారంభించాలని ఉద్ఘాటించారు. 45 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ రద్దీ, సాధారణ ట్రాఫిక్‌ను నిర్వహించడంలో ట్రాఫిక్ పోలీసు అధికారుల కృషిని కమిషనర్ అభినందించారు. పోలీస్ స్టాల్ కోసం స్థలాన్ని అందించినందుకు ఎగ్జిబిషన్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు. అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపిలు బి.కె.రాహుల్ హెగ్డే, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ వాది వీజేకే మూర్తి కన్నుమూత

### రిమ్స్ కు శరీర దానం, విషాదంలో సిపిఎం,ప్రజా సంఘాలు



**శ్రీకాకుళం, జనవరి 16 (నిఘా న్యూస్):** ప్రముఖ అభ్యుదయ వాది, వామపక్ష మేధావి, సి.ఐ.టి.యు. వ్యవస్థాపక అధ్యక్షులు వీ.జే.కే.మూర్తి (71) ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఎల్.ఐ.సి.ఉద్యోగిగా జీవితం ప్రారంభించి, ఆ ఉద్యోగుల సంఘానికే చాలా కాలం నాయకత్వం వహించిన వీ.జే.కే.మూర్తి ఆ తర్వాత వివిధ ప్రజా సంఘాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. 1922లో సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉంటూ జ్యూట్, శ్యాం పిస్టన్ కార్మిక ఉద్యమాలు ద్వారా మంచి గుర్తింపు పొందారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఉన్నారు. అభ్యుదయ సాహిత్యం పట్ల, సామాజిక సంస్కరణలు పట్ల ఎక్కువ కాలం ఆశక్తితో, అనురక్తితో అనేక కార్యక్రమాలు చేపట్టారు. గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం జిల్లా అధ్యక్షులుగా ఉంటూ చైతన్య కార్యక్రమాలు జరిపారు. సహనం, శాంతి, సౌమ్యతలకు మూర్తీభవించిన రూపమే ఆయన. ఆయన మరణం అభ్యుదయ వాదులకు తీవ్ర విషాదం కలిగించింది. మరణం ముందే ఆయన శరీరం రిమ్స్‌కు దానం చేయడానికి నిర్ణయించుకోవడం విశేషం. బుధవారం సాయంకాలం అకస్మాత్తుగా అస్వస్థతకు గురైనందున మెడీ కవర్ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర అనారోగ్యం కారణంగా గురువారం ఉదయం మరణించారు. అనంతరం ఆయన నివాసానికి తరలించిన భౌతిక కాయాన్ని సిపిఎం, వివిధ పార్టీల నాయకులు, కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కవులు, సాహితీవేత్తలు, రచయతలు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## బడంగ్పేట్‌లో... అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో సుమారు 45 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి స్థానిక మేయర్ చిగిరింత పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ లతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 30 వ డివిజన్ లోని బట్టేల్ గుట్ట కు 30 లక్షలతో నిర్మించిన మెట్లని, హెచ్ ఎం డీ ఏ నిధులు 21.70 లక్షలతో అభివృద్ధి పరిచిన పనులకు శంకుస్థాపనలు, పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సరస్వతి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

– బాలాపూర్, జనవరి16(నిఘా న్యూస్)



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com